182) దేసాక్షి/వరాళి

ప॥ నిజముదెలియనిమానేరమే కాక। భజననీవు చేపట్టినందు గడమా॥

చ॥ అంచల బరుసము లోహపుగాళికలనెల్ల। యెంచీనా పసిడి గావించుగాక।
నించిననిన్నాతుమ జింతించువారిపాతకాలు। మించనిచ్చేనా మేలే మెరయింతుగాక॥

***************************************************************************



***************************************************************************

చ॥ నలువంకరవికిరణాలు మేలుగీడని। తలగీనా యిన్నిటిలో దానేకాక।
యిల నీదాసుడు జాతి నెవ్వడైనా నీకృప। జెలగి పాపము జేసి చేకొనుగాక॥

చ॥ పూనినదిక్కుల గాలి పొందుగ నీడాడని। మానీనా లోకమెల్లా మలయుగాక।
మానక శ్రీవేంకటేశ మహిలో నీదాసులుండే-। దేనెలవైనా నీకిరవేకదా॥